ంతశాలలన్నీ ఒక్కటొక్కటే రాసాగాయి. నదులన్నీ వచ్చి సముద్రంలో
ిసినట్లు—వచ్చిన వాళ్ళందరూ పోలీసు మైదానంలో క్రిక్కిరిసిపోసాగారు.
ుదానంలో ఆటు పోటులు ఎక్కువైనాయి.

అది పేరుకు మాత్రమే మైదానం. అందులో ఆ చివర ఒకడు, ఈ
వర ఒకడు నిలబడి చేద త్రాడు పేనుకోవచ్చు. ఆ మైదానం అంచుల
ంబడే గోడకట్టి, ఓ ఎలిమెంటరీస్కూల్ బిల్డింగు కట్టుకోవచ్చు! (అనుకునే
ధుడుంటే!)

ప్రజలకు అందకుండా నిచ్చెన పై మెట్టున వున్నవాణ్ణి లోకం ప్రజా
వకుడనటంలేదూ? ఆ పరిభాషలో ఇది మైదానమే!

పోలీసువాళ్ళది గనుక, పోలీసు మైదాన మైంది. అయితే ఆ పోలీసు
ళ్ళు అరుదుగా నైనా దీన్ని వాడుకుంటున్నట్లు లేదు. "సత్యం చెప్పడానికి
యపడనవసరం లేదు." అన్నది గాంధీగారి సూక్తి. తొలగించడానికి వీలు
నంతగా పెరిగిపోయిన అవినీతిలా పోలీసుమైదానమంతటా నిండిపోయిన
ల్లేరు మొక్కలు, మలమూత్రావశేషాలు నిర్భయంగా నిజం చెబుతున్నాయి.

గంట ఎనిమిదిన్నరైంది. దయలేని సూర్యుడు పసిపిల్లల్ని ఎండలో
ాడ్చసాగేడు. ఒకవైపు కొందరు పంతుళ్లు పిల్లల్ని గదమాయించి కూర్చో
డుతున్నారు. వాళ్ళపాలిటికి అది గోడకుర్చీకంటే కఠినమైన శిక్షగా పరిణ
ంచింది. "అయ్యో! ఇక్కడ ముళ్ళు గుచ్చుకుంటున్నాయి, మా స్టారూ!
బ్బే! ఇక్కడ గలీజుగా వుంది మాస్టారూ!" అంటూ కుయ్యిలిడుతున్నారు.
ంరోవైపున - "ఉత్తరువుమేరకు తప్పక వచ్చాము. అందుకు దాఖలాగా,
ివిగో మా అవనత ముఖాలు!" అంటున్నట్లు పంతుళ్ళు రామ భద్రుడుగారి
ట్టెదుట నిలబడి ఓ "నమస్కారం" సమర్పించి వచ్చే తంతు కొనసాగు
ంన్నది.

పిల్లలకు యివ్వగలిగింది యిచ్చివేయగా, పెద్దలకు యివ్వగలిగింది
ిద పంతుళ్ళ దగ్గరే ముంటుంది? నమస్కారం తప్ప!

ంటూ వాపోయాడు. "మహాప్రభో! ఆ నాస్తికపు వెధవ నిన్ను నోటికి
్చినట్లు తిడుతుంటే ఎలా సహించమంటావు?" అన్నాడు భక్తుడు.
క్తా! నాకు వాడూ ఒకటే. నువ్వూ ఒకటే! దూషణ భూషణలు రెండూ
ు సమానమే! ఇన్నేళ్ళుగా నేను వాణ్ని పోషిస్తుంటే, నా భక్తాగ్రణిగా
ంది నువ్వు ఒక్కపూట వాడికి కూడుపెట్టలేకుండా బయటికి గెంటేశావు.
ా? ఎంతపొరపాటు!" అన్నాడు దేవుడు.

ఇంతకూ చెప్పొచ్చిందేమంటే—దేశమంతటా గాంధీ శతజయం
్త్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అవి జరగాలి కాబట్టి జరుగు
్నాయి. న్యూస్ పేపర్లన్నీ అందుకు సంబంధించిన వార్తలతోనే నిండి
తున్నాయి. అందరూ గాంధీని పొగిడేవాళ్లే! ఆవు సాధుజంతువే! ఈ
'టను బడిపిల్లల వల్లెవేయడం సబబుగానీ, మనుషుల్ని తినడం మానని
్షపులికూడా "ఆవు సాధుజంతు"వంటే ఎలా? గాంధీజీకి కావల్సింది వట్టి
గడ్తలుకావు. ఆయన దేవుడులాంటివాడు. తనను పొగిడిన వాళ్ళనూ
మిస్తాడు, పెదవి మెదపని వాళ్ళనూ ప్రేమిస్తాడు. ఆయన్ని పొగడ
ుకి మారుగా ఆయన సెలవిచ్చిన సిద్ధాంతాల్ని నిజంగా ఆచరణలో పెట్టి
్పుడే గాంధీతాత సంతోషిస్తాడు....."

రాజకీయ బాధితుడనబడే భూపతి ముళ్లమీద కూర్చున్నట్లుగా అసహ
గా అటూ ఇటూ కదిలాడు. చేతిప్రేళ్ళు-బైపు చేస్తున్నట్లు బల్లమీద
్తపడుతుండగా "కానిచ్చేసెయ్ బాబూ! కుర్రకుంకలు చచ్చిపోతున్నారు!"
టూ వగర్చాడు అధ్యక్షుడు.

"చిత్తం, చిత్తం! .... బాలబాలికలారా! సముద్రాన్నే దాటగలిగిన
హుమంతులవారికి పిల్లకాలువ ఒకలెక్కా అన్నట్టు, రెండుగంటలసేపే
ర్చోగలిగినమీరు మరో రెండు నిముషాలు కూర్చోలేరా?....గాంధీ
న్నాడంటే "ఏనాడైతే ప్రతివాడికి ముప్పూటలా తిండి, కట్టుకోడానికి
, వుండటానికి తగినయిల్లూ లభ్యంకాగలవో ఆనాడే దేశం రామరాజ్య
ించుకుంటుంది. నీ ప్రక్కయింటివాడు పస్తుంటే, నువ్వు పంచభక్ష్య

పరమాన్నాలు తింటావా? వాడికి గోచిపాతకైనా గతిలేకుండా వుంటే నువ్వు సిల్కుచొక్కా వేసుకుంటావా? వానలో వాడి అద్దెకొంప తడిపోయి, చలికి గజగజలాడుతూ నిలబడివుంటే, నువ్వు మేడమీది గదిలో అద్దాలకిటికీ దగ్గర కూర్చుంటావా? వాడికి కనీసం ఆ మూడూ అమరేవరకు విలాసంగా జీవించే అర్హత నీకులేదు.'' అన్నాడు గాంధీ. ఈ ఒక్క సూత్రాన్ని అక్షరాలా పాటిస్తేచాలు; అంతటి మహానుభావు దెవరైనా వుంటే-అతడే నిజమైన గాంధేయవాది! ....''

ఆ మాటతో తామందరూ ఏకీభవిస్తున్నట్టు తాము నిజమైన గాంధేయవాదులైనట్లు కుర్చీలలోని వాళ్ళందరూ గాంధీగారి బోసి నవ్వుల్లాంటి పవిత్రమైన మందహాసాలు వెలార్చారు.

''....గాంధీ యింకా ఏమంటారు-ఏ జాతిగొప్పది అని నన్నడిగితే స్త్రీని గౌరవించగల సంస్కారంవున్న జాతి అన్నిజాతులకంటే గొప్పదంటాను నేను.'' అని అంటారు. ''నీ భార్యముఖం చిన్నబోతే నీ మనసు ఆరాటపడదూ? నిన్ను కన్నతల్లి కష్టాల్లో వుంటే నీగుండె కలుక్కుమనదు నీ సోదరిని ఎవరైనా అవమానిస్తే, నీ నెత్తురు ఉడుకెక్కిపోదూ? నీ కన్న కూతురు కంట్లో నీళ్లుకారితే నీ హృదయం కరగిపోదూ? పరస్త్రీ విషయంలో కూడా అలాగే భావించుకో!'' అని అంటారు. అన్నివిధాల స్త్రీ అధికురాలు. మనంచేసే పనులన్నీ వాళ్లు మనకంటే బాగాచేస్తారు. గాంధీ అంతటివాడే స్త్రీని ఉన్నతురాలిగా భావించి గౌరవించారు. స్త్రీని గౌరవించడం తెలియనివాడు వట్టి అడివిమనిషి! మనమంతా నాగరికులమే! స్త్రీలను ఎలా గౌరవించాలో మనకు తెలుసుకదా?....

బాలబాలికలారా! గాంధీగారికి పిల్లలంటే చాలా యిష్టం! ఆయన పెద్దలమీదకంటే పిల్లలమీదనే నమ్మకం ఎక్కువ. తాను ఆశించిన రామరాజ్యం ఏనాటికైనా క్రొత్తతరాల బాలల మూలంగానే సధ్యంకాగలదని ఆయన గట్టినమ్మకం! కనుక, మీరందరూ బాగా చదువుకోవాలని, పెద్దవారై గాంధీగారి సూక్తులన్నిటినీ తు. చ. తప్పకుండా పాటించాల

గాంధీపటాన్ని బండిలో పెట్టారు. ఎద్దును బండికి కట్టార సినిమాపాట గాలిలోకి ఎగిరింది. బండి కదిలింది. బండివెనుక పెద్దలు న చారు. వారివెనుక పిల్లలు కదిలారు. వాళ్ళను అదుపులోపెడుతూ మేక కాపరుల్లాగా-పంతుళ్ళు! మహాత్ముని పేరు జయజయ ధ్వానాలతో కలి మిన్నుముట్టింది. జయజయ ధ్వానాలతో పోటీచేస్తూ రోడ్డుపొడుగునా వు దుమ్ముకూడా మింటికెగిరింది.

ముందు గాంధీగారు, వెనక రెండుఫర్లాంగుల పొడగున ప్రజావాహి ప్రజారథం ఎన్నో మలుపులు తిరుగుతూ వీధులన్నీ పరిభ్రమించి, ఎట్ట కేల తడబడే నడకతో మళ్ళీ పంచాయతీ ఆఫీసు ప్రాంగణం చేరుకొంది.

ఇక పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టాలిగదా? సులభంగా వుంటుం ఓ పని చేశారు. పంచాయతీ ఆఫీసుపక్కనే బందెలదొడ్డిలా ఓ పెద్ద రై మిల్లు వుంది. పిల్లలందర్నీ మిల్లు ఆవరణలోకి తోసి, గేటు మూసేశా మహాసముద్రమంత పెద్ద పళ్ళెరంలో నీటిబిందువులంత చిన్నచిన్న పిప్ప మెంట్లు రాశిపోసుకుని, లక్ష్మణస్వామి అనే ఆయన గేటువద్ద నిలబడ్డా ఆయన పంచాయతీ మెంబర్లలో ఒకడు. రామభద్రుడుగారికి కుడిభుజ పిల్లలు ఒక్కొక్కరే ఆయన యిచ్చిన ఒక్కొక్క పిప్పరమెంటు చే తీసుకుని బోనులో చిక్కుకున్న ఎలక పిల్ల తలుపు తీయగానే బయ దూకినట్లు, గేటులోంచి బయటపడుతున్నారు.

గంట పదకొండు కావస్తోంది. ఈ సంపకం ముగిసేదెప్పుడు? ఆ ఆవరణలో వున్న చేదబావి కన్న తల్లిలా పిల్లల్ని ఆహ్వానించింది. బావి నుంచి నీళ్లు చేది కడుపు నింపుకోసాగారు పిల్లలు.

ఆఖరి పిల్లవాడుకూడా పిప్పరమెంటు తీసుకుని గేటు దాటుకోగ రైస్‌మిల్లు ఆవరణ ఖాళీగా మిగిలిపోయింది. అయితే, లక్ష్మణస్వామి లోని పళ్లెంలో పిప్పరమెంట్లు మాత్రం ఖాళీకాలేదు. ఇంకా వున్నాయి.

లక్ష్మణస్వామి పళ్లెం క్రింద పెట్టాడు. కండువా అరుగుమీద పరి
డు. రెండు చేతులూ చేర్చి నాలుగుదోసిళ్ల పిప్పరమెంట్లు కండువామీద
శాడు! మూట గట్టాడు. ఎంగిలాకులో మెతుకుల్లా పళ్లెంలో నాలుగు
ప్పరమెంట్లు మిగిలిపోయాయి. ప్రక్కనున్న కొడుకుచేతికి మూట
ందించాడు, లక్ష్మణస్వామి. "ఒరే! దీన్ని తీసుకెళ్లి యింట్లో పెట్టు!"
న్నాడు. దూరంగా వున్న ఆఫీసు నౌకర్ని కేకేసి పిలిచాడు. అతని చేతికి
ళ్లెం అందించాడు. "దీన్ని తీసుకెళ్లి ఆఫీసులో పెట్టు?" అన్నాడు.

ఆహా! దేశం ఈ తీరున కొల్లబోతోందా!

పిల్లలంతా వెళ్లిపోయారు. పంతుళ్లు కూడా పలచబడి పోతున్నారు.
ా బడి టీచర్లంతా పంచాయతీ ఆఫీసు ముందరికి నడిచాము.

బయట ప్రెసిడెంటుగారు నిలబడి వున్నారు. "పరువుప్రతిష్ఠలు"గల
ారినో ఉద్దేశించి బిగ్గరగా "ఇదిగో శ్రీపతీ, వెళ్లిపోతున్నావా? అల్పాహారపు
ుదు ఉందయ్యా!" అంటున్నాడు.

"వెళ్లటంలేదులే!" అన్నాడు శ్రీపతి.

మా హెడ్మాస్టరుగారు ప్రెసిడెంటుగారి ముందు నిలబడి. చేతులు
డించి. "ఇక వెళ్లొస్తామండీ?" అన్నారు.

"ఆ! వెళ్లి రండి. వెళ్లి రండి!"

అక్కడి నుండి నాలుగు అడుగులు నడిచాక-"ముద్దు ముద్దుగా,
ుచ్చటగా వుంది!" అన్నాడు వెంకటాచలం.

"ఏమిటి?" అన్నాను.

"అదే! ఏనుగులు తినే తిండిని అల్పాహారం అనటం?"

ఆకలితో ఆవురావురుమంటూ, ఎండలో కాళ్లీడ్చుకుంటూ యింటి
పు నడుస్తూవుంటే-చిలకమర్తి వారి పద్యం చప్పున గుర్తుకువచ్చింది.

"....పిండుచున్నారు. మూతులు బిగియగట్టి!"

* * *

